విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

బాలిక పై అత్యాచారం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తమ బిడ్డను 'చెల్లి..చెల్లి..'అంటూ పిలిచాడు. తమకు తెలియకుండా కొన్ని నెలల నుండి అత్యాచారం చేస్తున్నాడు..' అంటూ బాలిక తల్లి తండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నెల్లూరు జిల్లా కోవూరు మండలంలోని కోవూరు పంచాయతీ గుమ్మలదిబ్బ ప్రాంతానికి చెందిన నిడిగుంట పవన్ అనే వ్యక్తి తమతో ఎంతో సన్నిహితంగా ఉంటూ బాలిక తనచెల్లి అని చెప్పుకునే వాడని, ఈ క్రమంలో కుటుంబ సభ్యులు కూడా పెద్దగా పట్టించుకునే వారు కాదని, ఇదే అదునుగా భావించిన పవన్ గత కొద్ది రోజులుగా ఆ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడనీ ఈ విషయాన్ని ఇంట్లో తల్లిదండ్రులు గాని, మరి ఎవరికైనా చెప్పినా చంపేస్తానని బెదిరించాడనీ చివరకు ఆ బాలిక మృగాడి హింసను తట్టుకోలేక తన తల్లిదండ్రులకు చెప్పడంతో వారు కోవూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ బిడ్డ జీవితాన్ని అన్యాయం చేసిన ఆ కామాంధుడైన పవన్ కు బుద్ధి చెప్పాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. పోలీసులు ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యాలయాల్లో మత సంబంధ కార్యక్రమాలు రాజ్యాంగ విరుద్ధం

విశాలాంధ్ర - కావలి: లౌకిక రాజ్యమైన భారతదేశంలో ప్రభుత్వ విద్యాలయాల్లో మత సంబంధిత కార్యక్రమాలను నిర్వహించడం రాజ్యాంగ విరుద్ధమని జనవిజ్ఞాన వేదిక కావలి పట్టణశాఖ తెలిపింది. అనంతపురం శ్రీకృష్ణ దేవరాయ యూనివర్శిటీలో సాక్షాత్తూ వైస్ ఛాన్స్ లర్ 24 ఫిబ్రవరి న మృత్యుంజయ హోమం చేయ తలపెట్టారని, ఇది తెల్సిన ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నేతలు యాగాన్ని తక్షణమే ఆపుతున్నట్లు ప్రకటించాలని విసి కి మెమొరాండం ఇచ్చి అభ్యర్థించారన్నారు. ఉద్యోగుల సంక్షేమం, వారి కోరిక మేర హోమం తలపెట్టామని దీనిలో మత రాజకీయ విధానాలు లేవని మొండిగా వైస్ ఛాన్స్ లర్ రామ కృష్ణారెడ్డి బుకాయించడం అత్యంత గర్హనీయమన్నారు. విద్యా లయాల్లో మత రాజకీయ విధానాలకు ప్రతిరూపమే "మృత్యుంజయ హోమం" అని, ఎవరు కాదన్నా శాస్త్రీయ దృక్పథం వైపు భావి పౌరులను నడపాల్సి వుండగా, మూఢ నమ్మకాలను పెంచే మృత్యుంజయ హోమం శాస్త్రీయతకు విరుద్ధమైందన్నారు. 24 వ తేదీన హోమాన్ని ఆపివేయాలని జనవిజ్ఞాన వేదిక డిమాండ్ చేస్తోందన్నారు.

లోకేష్ పాదయాత్ర మూగబోయింది

- ఎవరు తప్పు చేసినా జైలుకే
- పిడూరు పాలెంలో మంత్రి కాకాణికు జననీరాజనం

విశాలాంధ్ర-మనుబోలు: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్ చేపట్టిన యువ శం పాదయాత్రకు స్పందన కరువైందని వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. మనుబోలు మండలం పిడూరు పాలెం గ్రామంలో మంత్రి కాకాని మంగళ వారం గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఏడెం మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు వ్యవసాయ శాఖమంత్రి కాకానికు అడుగడుగునా పూలవర్షం కురిపిస్తూ జననీరాజనం పలికారు. బాణాసంచా మేళ తాళాలతో వైసిపి నాయకులు ఏడెం మల్లికార్జున్ రెడ్డి, ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కాకానికు ఇంటింటా తిరిగి సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా అడిగి తెలుసుకుని అందని వారికి అందేట్టు చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ ప్రధాన ధ్యేయంగా జగన్మోహన్ రెడ్డి ముందుకు సాగుతున్నారని అన్నారు. భారతదేశ చరిత్రలో ప్రజల సంక్షేమం కోసం ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందించిన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్నారు. చంద్రబాబుకు అధికారం ఎండమావేతో సమానం అని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలు ఎస్సీ ఎస్టీలకు పెద్దపీట వేశాం అన్నారు. గడపగడపకు ప్రభుత్వంకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా అడిగి తెలుసుకుని ఎవరికైనా అధికారులు అలసత్వం వల్ల సంక్షేమ పథకాలు అంద కుంటే వారికి అందేట్లు చేయడమే ప్రధాన లక్ష్యమని అన్నా రు. చంద్రబాబు లాగా మోసపోరిత వాగ్దానాలు జగన్మోహన్ రెడ్డి చేయడని తెలిపారు. ప్రభుత్వం చేసే కార్యక్రమాలు అడ్డుకోవాలని చంద్రబాబు ప్రధాన ఉద్దేశమని విమర్శించారు.గన్నవరం గొడవపై మీడియా మిత్రులు ప్రశ్నించగా ఏలాంటి వారైనా తప్పు చేస్తే శిక్ష తప్పదన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మరొకసారి ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమం ద్వారా గృహ సారధుల ,కన్వీనర్లు ప్రతి గడపకు కలవడం ఉన్నారని అన్నారు. చిన్నపాటి సమస్యలు తప్ప వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి సమస్యలు లేవని స్పష్టం చేశారు. పిడూరు పాలెం గ్రామంలో గతంలో ఎన్నడు లేని విధంగా కోట్ల రూపాయల అభివృద్ధి పనులు రోడ్లు ,డ్రైన్లు , నిర్మించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ ,మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్ ,సాయి మోహన్ రెడ్డి, ఆదినారాయణ, హర్షవర్ధన్ రెడ్డి, వెంకటసుబ్బ యాదవ్, శశి కుమార్ రెడ్డి ఉగ్గుమూడి గోపిరెడ్డి, వి రామిరెడ్డి, పద్మనాభరెడ్డి, చెంచయ్య, సర్వేపల్లి నియోజకవర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ గుంజి రమేష్ ,మండల వ్యాప్తంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అన్ని శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని దిశా నిర్దేశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రతి పక్షాల కుట్రలను తిప్పికొట్టి జరగబోయే శాసన మండలి ఎన్నికల్లో విజయబావుట ఎగురవేయాలని పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, రీజనల్ కో-ఆర్డినేటర్, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశం కు ముఖ్య అతిథి గా బాలినేని శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ ప్రతి పక్షాలు విషపు ప్రచారం చేస్తున్నాయని సమర్థవంతంగా తిప్పికొట్టాలని సూచించారు. ముఖ్య మంత్రి కాగానే ఇచ్చిన మాట ప్రకారం సచివాలయ వ్యవస్థ ద్వారా లక్షా ఇరవై తొమ్మిది వేల ఉద్యోగాలు కల్పించి పట్టభద్రులకు అండగా ఉన్నారని పేర్కొన్నారు. అదే విధంగా నాడు నేడు ద్వారా పాఠశాల లకు మహోర్దశ కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మో హరెడ్డిదని తెలిపారు. పట్టభద్రులకి ఉద్యోగ అవకాశాలు కల్పించిన. ఘనత ముఖ్యమంత్రి గారిదని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని దిశా నిర్దేశం చేశారు. అందరం కలసికట్టుగా పనిచేసి విజయబావుట ఎగురవేయాలని కోరారు. ఈ సమావేశంలో మంత్రి కాకాని గోవర్ధనరెడ్డి, ఎమ్.పిఆదాల ప్రభాకరరెడ్డి, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సి ల అభ్యర్థులు పాల్గొన్నారు.

మద్యం అక్రమ రవాణా పట్టివేత- వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర-కొండాపురం: మండలం లోని నెల్లూరు జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు కలిగిరి స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో స్టేషన్ ఎస్ హెచ్ వో బి అశోక్ కుమార్ , సిబ్బందితో కలసి కొండాపురం మండలము లో గల రేణమాల గ్రామం లో గల బస్సు షెల్టర్ ప్రాంతం వద్ద ఒక అక్రమ మద్యం రవాణా చేస్తున్న షేక్. సాబ్ జాన్ అదుపులో తీసుకున్నారు. ఈ దాడులలో వింజమూర్ ఎస్ హెచ్ వో బి అశోక్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

మహేష్ కుటుంబానికి గడ్డం నవ్య ఆర్థిక సాయం

విశాలాంధ్ర -మనుబోలు: సాటి మనిషి కష్టాలలో వుంటే తట్టు కోలేక తన అపన్న హస్తం అందించి తన మానవత్వంను సాటింది. మనుబోలుకి చెందిన మహేష్ ఇటీవల రైలు ప్రమా దంలో చనిపోయాడు. దీనితో ఆ కుటుంబం వీధిన పడింది. తన తండ్రి గడ్డం శ్రీనివాసులరెడ్డి ద్వారా మహేష్ కుటుంబం పడుతున్న కష్టాల ను తెలుసుకొని, స్పందించి వెంటనే ఆర్థిక సాయం గా పదివేలు రూపాయలు అందజేశారు. ఆ కుటుం బానికి అండగా నిలిచింది. పలువురు నవ్య ను అభినం దించారు. ఈ కార్యక్రమంలో గడ్డం శ్రీనివాసులు రెడ్డి, శివుడు రాజా గౌడ్, అనిల్ రెడ్డి, ఆన్సర్ బాషా, మందాటి వినోద్ కుమార్ పాల్గొన్నారు.

'మా నమ్మకం నువ్వే జగన్'లో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నెల్లూరు: నెల్లూరు నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరంలోని 39, 40 డివిజన్లకు సంబంధించి మూలాపేటలోని చాముండివారితోట పార్కు నందు కన్వీనర్లు, నూతనంగా నియమించిన గృహసారధులతో సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి గత ప్రభుత్వంలో ఏం చేసింది.. మన ప్రభుత్వంలో ఏం చేస్తున్నామన్న తేడాను ప్రజలకు తెలియజేయాలన్నారు. మనం అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనుల గురించి వివరించి వారికి భరోసా కల్పించాలని సూచించారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమ కరపత్రాలలో వున్న విషయాలను కన్వీనర్లు, గృహసారథులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎం.డి.ఖలీల్ అహ్మద్, జంగమ కార్పోరేషన్ చైర్ పర్సన్ వావిలేటి ప్రసన్న, వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు పాల్గొన్నారు.

గృహ సారధులు పార్టీకి రథసారధులు

విశాలాంధ్ర - వలేటివారిపాలెం : సచివాలయ గృహసారధులుగా నియమించబడ్డ మీరందరూ భవిష్యత్తులో పార్టీకి రథసారధులుగా ఉంటూ పార్టీ విజయానికి కృషి చేయాలని జేసీఎస్ మండల కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, కందుకూరి శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆదేశాలతో చుండి సర్పంచ్ ఇరుపని సతీష్ అధ్యక్షతన "మా నమ్మకం...నువ్వే జగన్" కార్యక్రమంలో బాగంగా నూతనంగా నియమించబడిన సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు అవగాహన కార్యక్రమం మంగళవారం సాయంత్రం మండలంలోని చుండి, కాకర్లపాలెం, అమ్మపాలెం, బంగారక్కపాలెం గ్రామాల లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నూతనంగా నిర్మించబడిన సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొనగా జేసీఎస్ కన్వీనర్అనుమోలు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గృహ సారధులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం వారికి అందించిన సంక్షేమ పథకాలను సవివరంగా వివరించి, గతప్రభుత్వానికి మనప్రభుత్వానికి వ్యత్యాసాన్ని వారికి వివరించాలని అన్నారు. పార్టీ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన కార్యక్రమం కాబట్టి ప్రతి ఒక్కరు 2024 వ సంవత్సరంలో ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యే గా మహిధర్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత గృహసారథులు, కన్వీనర్లపైన ఉందని అన్నారు. ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు స్టిక్కర్లు అంటించి వారి నుంచి మంచి రెస్పాన్స్ వచ్చేటట్లు చూసి వారికి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత మీ పై ఉందని అన్నారు. ప్రభుత్వ పథకాలు రాని ఇంటికి ప్రభుత్వపథకాలు వచ్చేటట్లు చేసే బాధ్యత మీ మీద ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇరుపని అంజయ్య, చుండి ఎంపీటీసీ చౌడబోయిన యానాది, పరిటాల వీరాస్వామి, యాళ్ల శివకుమార్ రెడ్డి, నాగిరెడ్డి వేణు గోపాల్ రెడ్డి, గుత్తా గోపి, పూలిగుంటమాల్యాద్రి, ముతకని రామాంజయ్య, ఇరుపని క్రిష్టయ్య, ముతకని మస్తాన్ రావు ఎల్ ఐసీ మాల్యాద్రి, పాల్గొన్నారు.

రూ.40తో ఒక విద్యార్థికి భోజనం పెట్టడం సాధ్యమా?: టిడిపి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నెల్లూరు లోని జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో టిడిపి పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లోని ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి డైట్ ఛార్జీలు పెంచక పోవడంతో హాస్టల్ విద్యార్థులు అర్థాకలితో అలమటిస్తున్నారని, వెంటనే డైట్ ఛార్జీలు పెంచాలని టిడిపి అనేక రోజులుగా డిమాండ్ చేస్తోందని, టిడిపి విద్యార్థి విభాగం టిఎన్ఎస్ఎఫ్రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేసిందని, అయితే వైసీపీ ప్రభుత్వం పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను పరిగణ లేకి తీసుకోకుండా హాస్టల్ విద్యర్థులకు డైట్ ఛార్జీలను నామ మాత్రంగా పెంచిందన్నారు. ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీల ప్రకారం రూ 40 తో ఒక విద్యార్థికి మూడు పూటలా మెను ప్రకారం ఆహారం పెట్టాలి.నేడు ఉన్న నిత్యావసర వస్తువుల ధరలతో రూ.40 రూపాయలతో కడుపునిండా ఆహారం పెట్టడం సాధ్యమాగ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం 5,6,7 తరగతులు విద్యార్థులకు డైట్ ఛార్జీలను రూ. 750 నుండి రూ. 1250 కి పెంచితే, నేడు వైసీపీ ప్రభుత్వం రూ.1250 నుండి రూ.1400 కు పెంచింది.అంటే తెలుగుదేశం ప్రభుత్వం 2018 లో 66 శాతం పెంచితే, వైసీపీ ప్రభుత్వం నాలుగు సంవత్సరాల తరువాత కేవలం 12 శాతం మాత్రమే పెంచింది.ఇదే కాలంలో నిత్యావసర వస్తువుల ధరల మాత్రం దాదాపు వంద శాతం పెరిగాయి.గతంలో తెలుగుదేశం ప్రభుత్వం 2018 లో డైట్ ఛార్జీలను పెంచుతూ ఇచ్చిన జీ ఓ నంబర్ 82 లో ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో అప్పటి నిత్యావసర వస్తువుల ధరల ప్రకారం డైట్ ఛార్జీలను పెంచాలని స్పష్టంగా పేర్కొనడం జరిగింది. అయినా వైసీపీ ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా డైట్ ఛార్జీలను పెంచలేదు.దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలుగుదేశం ప్రభుత్వం ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు చికెన్ తో కూడిన భోజనం పెట్టింది.అయితే గత నాలుగు సంవత్సరాలుగా డైట్ ఛార్జీలను వైసీపీ ప్రభుత్వం పేంచక పోవడంతో,అదే సమయంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో హాస్టల్ వార్డెన్లు విద్యార్థులకు కడుపునిండా భోజనం పెట్టలేక పోయారు.ఇప్పుడు కూడా ప్రభుత్వం నామ మాత్రంగా పెంచిన డైట్ ఛార్జీలను జూన్ నెల నుండి అమలు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉంది. ప్రభుత్వం వెంటనే పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా డైట్ ఛార్జీలను పెంచడం తో పాటు పెంచిన ఛార్జీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

చిరస్మరణీయుడు మేకపాటి గౌతమ్ రెడ్డి

మండలం నుంచి భారీగా తరలి వెళ్లిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: చిన్న వయసులోనే రాజకీయాల్లో అత్యుత్తమ లక్షణాలతో అందరి మన్ననలు పొంది అకాల మృతి చెందిన మేకపాటి గౌతంరెడ్డి చిరస్మరణీయుడని ఏ ఎస్ పేట మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి బి పద్మజా రెడ్డి తెలిపారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతంరెడ్డి మృతి చెంది ఏడాదైన సందర్భంగా ఆయన స్వగ్రామమైన బ్రాహ్మణ పల్లెలో మంగళవారం మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఆయన కుమారుడు ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో భారిస్థాయిలో సంస్మరణ సభ నిర్వహించారు. సంస్మరణ సభకు ఏఎస్పేట మండలం నుంచి భారీ స్థాయిలో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. స్వర్గీయ మేకపాటి గౌతంరెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గం శాసనసభ్యులుగా మంత్రిగా పనిచేసిన మేకపాటి గౌతంరెడ్డి నియోజకవర్గ ప్రజల గుండెల్లో నిలిచిపోయా రన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందించడంలో విశేష కృషి చేశారన్నారు. ఆయన రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న ప్రస్తుత ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి అన్న అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు దగ్గరయ్యారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల ఆర్థిక పరిస్థితులు మెరుగు పడేందుకు యువతకు ఉద్యోగాలు కల్పన చేసేందుకు కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిరంతర కృషి ఎమ్మెల్యే చేస్తున్నారని తెలిపారు. ఆమెతోపాటు మండల జెసిఎస్ కన్వీనర్ పులిమే వెంకట రమేష్ రెడ్డి, చెంచు రెడ్డి, అక్బర్ వైస్ చైర్మన్ షౌకత్ అలీ ,రంగారెడ్డి శ్రీహరి, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, హజరత్ అమ్మ, శ్రీనివాసులు రెడ్డి, పఠాన్ ఖాదర్బాషా, షబ్బీర్ భాష, జనార్ధన్ రెడ్డి కోటిరెడ్డి వెంకటేశ్వర్లు నాయుడు, జిల్లాని భాష, అబ్బిరెడ్డి, ముజీర్, జకీర్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ ఖాదర్ బాషా పాల్గొన్నారు.

కర్మాగారాల్లో జరిగే రసాయనాల దుర్ఘటనల పట్ల అప్రమత్తం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కర్మాగారాల్లో జరిగే రసాయనాల దుర్ఘటనల పట్ల అప్రమత్తంగా ఉండి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధికారులకు సూచించారు.మంగళవారం ఉదయం వారు గుంటూరులోని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయం నుండి ఎస్ డి ఎం ఏ సలహాదారు మొహంతితో కలసి రాష్ట్రంలోని 11 జిల్లాల కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతో కర్మాగా రాల్లో రసాయనాల దుర్ఘటనలు - రెండవ దశ టేబుల్ టాప్ ఎక్సర్సైజ్ కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాల వారీగా చేపడుతున్న ముందస్తు జాగ్రత్తలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరదలు తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాలతో పాటు అగ్ని ప్రమాదాలు బహుళ దుర్ఘటనలు సంభవించి నప్పుడు రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపకదళం, వైద్య ఆరోగ్యశాఖ, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, బెటాలియన్లు, రవాణా, విద్యుత్ శాఖల అధికారులందరూ అప్రమత్తమై తక్షణమే సహాయక చర్యలు చేపట్టవలసి ఉంటుందన్నారు. ఇందుకోసం ముందస్తుగా నమూనా డ్రిల్లు చేపట్టవలసి ఉంటుందన్నారు. ఇందులో భాగంగా ప్రత్యేకించి కొన్ని కర్మాగారాల్లో ప్రమాదకర రసాయనాల వలన సంభవించే దుర్ఘటన పట్ల ఆయా పరిశ్రమలు, కర్మాగారాల అధికారులు, అన్ని ప్రభుత్వ శాఖల ఇంజనీరింగ్ విభాగాలు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టవలసి ఉంటుందన్నారు. ఒకవేళ అనుకోకుండా ప్రమాదాలు సంభవిస్తే ఆస్తి, ప్రాణ నష్టాలు వీలైనంతవరకు తగ్గించేందుకు ఒక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. నియంత్రణ విభాగాలు ఏర్పా టు చేసి చురుగ్గా పనిచేసేలా చూడాలన్నారు. జరిగిన ప్రదేశం నుండి ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు ప్రామాణిక పద్ధతులను అనుసరిస్తూ అన్ని అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. ఈనెల 23వ తేదీన మూడవ దశ అయిన నమూనా (మాక్)ఎక్సర్సైజ్ కార్యక్ర మాన్ని నిర్వహించాలన్నారు. గతంలో జరిగిన దుర్ఘటనలను గమనంలోనికి తీసుకుని అటువంటి మరలా జరగకుండా నియంత్రించ డానికి జిల్లా యంత్రాంగం అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారుఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ వి.సీ. హాల్ నుండి జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ మారుతి ప్రసాద్, డిఎస్పి సుభాని, నెల్లూరు నగరపాలక సంస్థ ఎస్.ఈ. సంపత్ కుమార్, ఏఎంవిఐ రఘు, తదితర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు

వివరణ ఇచ్చుకున్న ఉద్యోగులు

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: విధులు సక్రమంగా నిర్వహించని సచివాలయ ఉద్యోగులకు ఎంపీడీవో ఎం భాస్కర్ షోకాజ్ నోటీసులు ఇచ్చారు. దాంతో సచివాలయ ఉద్యోగులు వారి వారి వివరణలను మంగళవారం ఆయనకు అందజేశారు. వివరాల్లోకి వెళితే ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థలో ఉద్యోగాల్లో చేరిన యువత రెండేళ్ల తర్వాత పర్మినెంట్ అయ్యారు. వారు విధులు ఎలా చేసినా అడిగే వారెవరున్నారు? అన్న దీమాతో ఉన్నారని పిస్తోంది. కొందరు సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. దాంతో ప్రభుత్వం ఇటీవల ఉద్యోగస్తులందరికీ వేలిముద్రలు, ఫేస్ రీడింగ్ ఫోటోలు పెట్టి బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిన విషయం విధితమే.. అయినా కొందరు ఉద్యోగులు సక్రమంగా విధులు నిర్వహించడం లేదని తెలుస్తోంది. గత శుక్రవారం ఏ ఎస్ పేట మండలంలోని 13 సచివాలయాల పరిధిలో 43 మంది విధులకు దుమ్మా కొట్టి సాయంత్రం వేళల్లో ముందుగానే ఐదు గంటల్లోపు ఇళ్లకు వెళ్లిపోయారు. అది గమనించిన అధికారులు ఆన్లైన్ అటెండెన్స్ ను పరిశీలించారు. దాంతో మండలంలోని 43 మంది ఐదు గంటలకంటే ముందుగా వెళ్లారని నిర్ధారించుకున్న ఎంపీడీవో భాస్కర్ వారందరికీ షోకాజు నోటీసులు జారీ చేశారు. వారి సంజాయిషీ మంగళవారం లోపు ఇవ్వాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని ఆదేశాలు జారీ చేసారు. దాంతో షోకాజ్ నోటీసులు అందుకున్న సచివాలయం ఉద్యోగులు మంగళవారం ఎంపీడీవో భాస్కర్ కు ,ఎంపీపీ బి పద్మజా రెడ్డికి సంజాయిషీ ఇచ్చారు.

రోగులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర -మర్రిపాడు: మాజీ మంత్రి మేకపాటి గౌతంరెడ్డి ప్రథమ వర్థం తి సందర్భంగా మండల కేం ద్రం లోని ప్రాథమిక వైద్య శాలలో మేకపాటి గౌతం రెడ్డి చిత్ర పటానికి నివాళులర్పించి అనంతరం రోగులకు, హాస్పిటల్స్ సిబ్బందికి వైసీపీ నాయకులు గంగవరపు శ్రీనువాసులు నాయుడు, జేసిఎస్ మండల కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు సోమల మాధవ రెడ్డి, తిక్కవరం నాయ కులు చంద్ర. నారాయణస్వామి, విష్ణు, ఓబులేసు, వెంకటయ్య, నరసింహులు, పద్మారావు, సురేష్, రత్తయ్య, కార్య కర్తలు, గౌతమ్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

జెవివి ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని రెడ్ క్రాస్ భవనంలో జనవిజ్ఞాన వేదిక (జెవివి) కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాలల విద్యార్థులకు జూనియర్, సీనియర్ విభాగాలకు క్విజ్ పోటీలు నిర్వహించారు. సీనియర్స్ విభాగంలో 30 పాఠశాలలు, జూనియర్స్ విభాగంలో 28 పాఠశాలలు పాల్గొన్నాయి. ఒక్కొక్క స్కూల్ నుండి ముగ్గురు చొప్పున విద్యార్థులు హాజరయ్యారు. జనవిజ్ఞానవేదిక కావలి పట్టణ శాఖ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఫిబ్రవరి 28వ తేదిన జరుగు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వివిధ పోటీలునిర్వహిస్తున్నామన్నారు. ప్రజల్లో ఉండే మూఢ నమ్మకాలను తొలగించడం, విద్యార్థులలో శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించడం కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని తెలియ చేశారు. ఇప్పటి వరకు నిర్వహించిన వివిధ పోటీలకు పాఠశాల యాజమాన్యాలు, తల్లీ దండ్రులు తమకు అన్నివిధాలా సహకరించినందులకు ధన్యవాదాలు తెలుపుతు న్నామన్నారు. సీనియర్ విభాగానికి ప్రశ్నపత్రం కావలి రెడ్ క్రాస్ సెక్రటరీ గంధం ప్రసన్నాంజనేయులు, జూనియ ర్స్ విభాగానికి నెల్లూరు జిల్లా రెడ్ క్రాస్ ఇంచార్జి చైర్మన్ దామిశెట్టి సుధీర్ నాయుడు లు ప్రశ్నా పత్రాలు అందజేశారు. సీనియర్స్ విభాగానికి క్విజ్ మాస్టర్ గా క్ జిలాని బాష, ఆకుల రమణయ్య, జూనియర్స్ కు ఎస్.రామకృష్ణ లు నిర్వహించారు. ఇప్పటివరకు నిర్వహించిన పోటీలలో విజేతలైన వారికి జాతీయసైన్స్ దినోత్సవం రోజున బహుమతులు అందచేయడం జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలోసెక్రటరీ గాదిరెడ్డి హర నాథ్, జిల్లా నాయకులు ఆకుల రమణయ్య, ఉపాధ్యక్షులు పాపి శెట్టి జానకిరామ్, జాయింట్ సెక్రటరీ ఖాదర్ బాష, శారదా, వెంకయ్య, జాన్,షేక్ రఫీ, రెడ్ క్రాస్ భవనం వెన్యూ ఇంచార్జ్ హరి నారప రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

(CIN: L05005AP1990PLC011276)

రిజిస్టర్డ్ ఆఫీస్ : వెంకన్నపాలెం గ్రామం, టీ.పి. గూడూరు మండలం, నెల్లూరు జిల్లా, ఏపీ, పిన్-524 002

వెబ్సైట్: www.sharatindustries.com/Email : cs@sharatindustries.com/MobNo: 88976 28787

పోస్టల్ బ్యాలెట్ మరియు ఇ-ఓటింగ్ సమాచార ప్రకటన

ఫిబ్రవరి 10, 2023 నాటి పోస్టల్ బ్యాలెట్ నోటీసులోని నిర్దేశిత తీర్మానాలపై సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ ("సిడిఎస్ఎల్") ద్వారా ఎలక్ట్రానిక్ మార్గం(**రిమోట్ ఇ-ఓటింగ్**)లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా కంపెనీ సభ్యుల సమ్మతిని కోరుతూ కంపెనీల (నిర్వహణ మరియు పరిపాలన) రూల్స్, 2014 ("చట్టం")లోని రూల్స్ 20 మరియు 22తో చదువుకునే కంపెనీల చట్టం, 2013 ("చట్టం")లోని సెక్షన్లు 108 మరియు 110 మరియు వర్తించే ఏవైనా ఇతర నిబంధనలు మరియు సాధారణ సర్క్యులర్ నంబర్.14/2020 తేదీ ఏప్రిల్ 8, 2020 మరియు 17/2020 తేదీ ఏప్రిల్ 13, 2020 నాటి సాధారణ సర్క్యులర్ నెం.11/2022 డిసెంబర్ 28, 2022 నాటి భారత ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఇతర సంబంధిత సర్క్యులర్ల (**"ఎంసీఏ సర్క్యులర్లు"**)కు అనుగుణంగా నోటీసు జారీ చేయడమైనది. ఎంసీఏ సర్క్యులర్లకు అనుగుణంగా ఇ-మెయిల్ చిరునామాలను (కంపెనీలో లేదా డిపాజిటరీలతో నమోదు చే ఇ-మెయిల్ చిరునామా) నమోదు చేసుకున్న మరియు **కటాఫ్ తేదీ అనగా ఫిబ్రవరి 17, 2023 ("కట్-ఆఫ్ తేదీ")**న పని గంటలు ముగిసే సరికి సభ్యుల రిజిస్టరు మరియు డిపాజిటరీలు నిర్వహించే లాభదాయకమైన యజమానుల జాబితాలో పేర్లు ఉన్న కంపెనీ సభ్యులందరికీ 21 ఫిబ్రవరి, 2023 మంగళవారం ఇ-మెయిల్ ద్వారా మాత్రమే పోస్టల్ బ్యాలెట్ **("నోటీస్")** నోటీసును పంపడమైనది. సభ్యులు తమ సమ్మతిని లేదా అసమ్మతిని **రిమోట్ ఇ-ఓటింగ్** ద్వారా మాత్రమే తెలియజేయాలి.

పోస్టల్ బ్యాలెట్ నోటీసుతో పాటు మెటీరియల్ ఫ్యాక్ట్స్ స్టేట్మెంట్ కంపెనీ వెబ్సైట్ **www.sharatindustries.com** మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్సైట్ అనగా **www.sharatindustries.com** మరియు సీడీఎస్ఎల్ వెబ్సైట్: **www.evotingindia.com** అప్లోడ్ చేయబడింది.

రిమోట్ ఇ-ఓటింగ్ 22 ఫిబ్రవరి 2023 బుధవారం ఉదయం 9:00 గంటలకు ప్రారంభమై 23 మార్చి 2023 గురువారం సాయంత్రం 5:00 గంటలకు ముగుస్తుంది. ఈ వ్యవధిలో, కటాఫ్ తేదీ నాటికి షేర్లను కలిగి ఉన్న కంపెనీ సభ్యులు ఎలక్ట్రానిక్ పద్ధతిలో తమ ఓట్లను వేయవచ్చు. **గురువారం, 23 మార్చి 2023**న సాయంత్రం 5.00 గంటల తర్వాత రిమోట్ ఇ-ఓటింగ్ బ్లాక్ చేయబడుతుంది. ఓటింగ్కు అనుమతించబడదు.

పోస్టల్ బ్యాలెట్ (రిమోట్ ఇ-ఓటింగ్) ప్రక్రియను న్యాయమైన మరియు పారదర్శకంగా నిర్వహించడానికి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, శ్రీ అమ్రేష్ కుమార్ ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీ (ఐసిఎస్ఐ మెంబర్షిప్ నెం.ఎ32262 మరియు సర్టిఫికేట్ ఆఫ్ ప్రాక్టీస్ నెం.22067) మరియు ఎం/ఎస్. అమ్రేష్ & అసోసియేట్స్, కంపెనీ సెక్రటరీస్ యజమాని అమ్రేష్ కుమార్ను స్క్రూటినైజర్గా నియమించినారు.

డీమెటీరియలైజ్డ్ మోడ్లో షేర్లను కలిగి ఉన్న సభ్యులు సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్లతో ఇమెయిల్ చిరునామాతో సహా వారి కెవైసి వివరాలను నమోదు చేయాలని/నవీకరించాలని అభ్యర్థించడమైనది. భౌతిక రూపంలో షేర్లను కలిగి ఉన్న సభ్యులు అవసరమైన పత్రాలతో పాటుగా సరిగా పూర్తి చేసి, సంతకం చేసిన ఫారమ్ ఐఎస్ఆర్-1ని కంపెనీ ఆర్టీఏకి investors@cameoindia.com వద్ద సమర్పించడం సహా తమ కెవైసి వివరాలను ఇ-మెయిల్ చిరునామాతో సహా రిజిస్టర్ చేసుకోవాలని/నవీకరించాలని అభ్యర్థించడమైనది.

పోస్టల్ బ్యాలెట్ (రిమోట్ ఇ-ఓటింగ్) ఫలితాలు **27 మార్చి 2023 సోమవారం** లేదా అంతకు ముందు (అంటే, ఇ-ఓటింగ్ వ్యవధి ముగిసిన 2 పని రోజులలోపు) ప్రకటించబడతాయి. స్క్రూటినైజర్ నివేదికతో పాటు ఫలితం కంపెనీ రిజిస్టర్డ్ ఆఫీస్లో ప్రదర్శించబడుతుంది మరియు కంపెనీ వెబ్సైట్ **www.sharatindustries.com** లో, సిడిఎస్ఎల్ వెబ్సైట్ **www.evotingindia.com** లో కూడా ఉంచబడుతుంది మరియు స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలియజేయబడును.

రిమోట్ ఇ-ఓటింగ్ కోసం సూచనలు నోటీసులో అందించబడ్డాయి. సిడిఎస్ఎల్ ఇ-ఓటింగ్ విధానంలో ఇ-ఓటింగ్కు సంబంధించి మీకు ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉన్నట్లయితే లేదా ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఓటింగ్ చేసే సదుపాయంతో సంబంధించిన ఏవైనా ఫిర్యాదులున్నట్లయితే సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ సీనియర్ మేనేజర్ శ్రీరాకేష్ దాల్వీకి తెలియజేయవచ్చు, ఎ వింగ్, 25వ అంతస్తు, మారథాన్ ఫ్యూచర్స్, మఫత్లాల్ మిల్ కాంపౌండ్స్, ఎన్ఎం జోషి మార్గ్, లోయర్ పరేల్ (తూర్పు), ముంబై - 400013. లేదా **helpdesk.evoting@cdslindia.com** కు ఇమెయిల్ పంపండి లేదా 022-23058738/టోల్ ఫ్రీ నంబర్ 1800 22 55533కి కాల్ చేయండి.

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తరఫున
సం/-
శరత్రెడ్డి
హోల్టైమ్ డైరెక్టర్
డిఐఎన్: 02929724

ప్రదేశము : నెల్లూరు
తేదీ : 21, ఫిబ్రవరి, 2023

నేడు స్థానిక సంస్థల వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మేరీగ నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు స్థానికులు మేరీగ మురళీధర్ స్థానిక సంస్థల ఎంఎల్ సి అభ్యర్థిగా బుధవారం నెల్లూరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నామినేషన్ దాఖలు చేయనున్నారు. రాపూరు మండలం రాపూరు స్థానికులు, అందరివాడు సౌమ్యుడు, ఆత్మీయుడు, ప్రజల బాధలు తెలిసిన మనలో వాడు మేరీగ మురళీధర్ నామినేషన్ కు రాపూరు మండలం నుండి వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున నెల్లూరుకు తరలి రావాలని, మేరిగ మురళి నామినేషన్‌ను విజయవంతం చేయాలని వైసీపీ సీనియర్ నాయకులు శ్రీకిరెడ్డి రాఘవ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీకి రెడ్డి శశిధర్ రెడ్డి, జెసిఎస్ ఇంచార్జీ దందోలు లక్ష్మీ నారాయణరెడ్డి తెలిపారు.

చంద్రబాబు పాదం ఐరన్ లెగ్

- మోసం చేసి బతకటమే చంద్రబాబు పని
- మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు పాదం ఐరన్ లెగ్ గా చరిత్రకి ఎక్కిందని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ధ్వజ మెత్తారు. వెంకటాచలం మండలంలోని చెముదు గుంట షిడ్స్ కళ్యాణ మండపంలో ఆయన మాట్లాడుతూ దివంగత ఎన్టీఆర్దగ్గరనుంచిపార్టీనిబలవంతంగా లాక్కున్న చంద్రబాబు నాయుడు కనీసం పార్టీని కూడా నడుపుకోవడం చేత కాదన్నారు. మోసం చేసి బతకడమే చంద్రబాబు పనిగా పెట్టుకున్నారన్నారు. నీతి, నిజాయితీ అనేది చంద్రబాబులో ముచ్చుకైనా లేదన్నారు. తన కొడుకు లోకేష్ కు బాధ్యతలు అప్పగించేందుకు నానా అవస్థలు పడుతు న్నారన్నారు. చంద్రబాబు నాయుడు ఎక్కడికి వెళ్లినా అపశకునాలే ఎదురవుతున్నాయని నెల్లూరుకు వస్తే ఆరుగురిని చంపేశాడని, విజయవాడలో చీరలు పంపిణీ కార్యక్రమంలో ముగ్గురు మృత్యువాత పడ్డారని, ఒంగోలు జిల్లాలో మరికొందరు మృతి చెందారని చంద్రబాబు నాయుడు ఎక్కడ పాదం పెట్టినా అక్కడ బస్మాసురుడి లాగా మారాడన్నారు. నారా లోకేష్ పాదయాత్రలో ప్రముఖ సినీ నటుడు తారకరత్న మృతి చెందాడన్నారు. ప్రజలతో పాటు దేవుడు కూడా చంద్రబాబు నాయుడు పరిపాలన వద్దని కోరుకుంటున్నారని తేటతెల్లమవుతోందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన రంజకమైన పరిపాలన సాగిస్తున్నా రన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గృహ సారథుల ద్వారా ప్రతి ఇంటికి చేరేలా ప్రచార బాధ్యతలు అప్పగిస్తున్నామన్నారు. వైసీపీని మరింత బలోపేతం చేసే దిశగా గృహ సారథులకు సూచనలు అందిస్తున్నామన్నారు.

ఆదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిల్లకూరు మండలం తమ్మిని పట్నం పంచాయతీ గుమ్మ లదిబ్బ గ్రామంలో గ్రామస్తులతో కలిసి ఫౌండేషన్ ప్రతినిధులు స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని గ్రామస్తులకు పిలుపు నిచ్చారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలకు వ్యాధులు రాకుండా పర్యావరణం కలుషితం కాకుండా ఉంటుందని వారు పేర్కొన్నారు. సుమారు 200 మందితో గ్రామంలోని చెత్తాచెదారాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుబ్రమణ్యం కార్యదర్శి గరుడయ్య ఫౌండేషన్ ప్రతినిధులు, అదాని కృష్ణపట్నం పోర్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏపీ అభివృద్ధి బిజేపికే సాధ్యం

బీజేపీ జిల్లా నేత బోలా

విశాలాంధ్ర-మనుబోలు: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బీజేపీకే సాధ్యమని జిల్లా బీజేపీ నేత బోలా శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం కాగితాల పూరులో తమ నివాసం వద్ద విలేకరులతో ఆయన మాట్లడుతూ మితిమీరిన ప్రజా సంక్షేమ పథకాలు బతకడానికి తప్ప బతుకు తెరువు చూపించవని, ఎన్ని ఉపాధి అవకాశాలు చూపిస్తే అంత హాయిగా ప్రజలు తమ స్వంతంగా బతుకు తారన్నారు. తెలిసి తెలిసి ప్రజా ధనాన్ని స్వార్థం తో ఓటుగా మార్చడానికి ఈ ధన వితరణ ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్ కు శాపంగా మారుతుందన్నారు.

వ్యవసాయం, పశుసంవర్ధక మత్స్య శాఖల
పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో బీద మస్తాన్ రావు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: న్యూఢిల్లీలో పార్లమెంట్ భవనంలో వ్యవ సాయం, పశు సంవర్ధక, మత్స్య శాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖల పార్లమెంటరీ కమిటీ సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులైన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు పాల్గొ న్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ మంత్రిత్వ శాఖలో గల వివిధ డిపార్టు మెంట్లు అయిన వ్యవసాయం రైతుల సంక్షేమం, వ్యవసా య పరిశోధనా విభాగం, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు మొదలగు డిపార్టుమెంట్ల 2023-24 సంవత్సరానికి సంబంధించిన పద్దుల డిమాండ్లపై చర్చించారు.

టిడిపి పట్టభద్రుల ఎంఎల్సి అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలో పలు గ్రా మలలో టిడిపి పట్టభద్రుల ఎంఎల్ సి అభ్యర్థిగా కంచర్ల శ్రీకాంత్ ని గెలిపించాలని రాపూరు మండల టిడిపి అధ్యక్షులు దందోలు వేంకటేశ్వ రరెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ, రాష్ట్ర ఎస్ సిసెల్ కార్య నిర్వాహక కార్యదర్శి పచ్చిగళ్ళ రత్నం ప్రచారం చేశారు. ఈ సందర్భం గా దందోలు మాట్లాడుతూ వెంకటగిరి మాజీ శాసన సభ్యులు , ఇన్‌చార్జి కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు రాపూరు మండలంలోని కంబా లపల్లి, సంక్రాంతి పల్లి , శానా యిపాలెం, వేపినాపి ,నెల్లెపల్లి, గిలకపాడు బోజన పల్లి, రాపూ ర్ బిట్ -3 గ్రామాలలో మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బలపరిచిన పట్టభద్రుల అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని అన్ని సచివాలయాల సిబ్బందిని, అన్ని స్కూల్ టీచర్స్ ని, ఆయా గ్రామాల్లోని పట్ట భద్రులను, కండ లేరు గురుకుల పాఠశాల సిబ్బందిని, డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ సోదరు దు విష్ణు చైతన్య వారి టీం తో కలసి మంగ ళవారం ప్రచారం చేశారని దందోలు వెంకటేశ్వ ర్లు రెడ్డి తెలిపారు. వీరితో పాటు రాపూరు మండల ప్రధాన కార్యదర్శి తూమాటి పెంచలయ్య, మండల తెలుగు రైతు అధ్యక్షులు నీలం పూర్ణ చంద్ర రెడ్డి , తానంచర్ల టిడిపి అధ్యక్షులు సర్వేపల్లి కోటయ్య, కంబాల పల్లి పంచాయతీ ఐటిడిపి కోఆర్డినేటర్ బక్క శంకర్, గిల కపాడు గ్రామ నాయకులు చుండు వెంకటేశ్వర్లు పచ్చ వెం కటేశ్వర్లు నాయుడు, కేతు శ్రీని వాసులు రెడ్డి, పచ్చ నరేష్, అన్ని గ్రామ పార్టీ నాయ కులు పాల్గొన్నారు.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మంగళవారం ఉదయం కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన నెల్లూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి (జిజిహెచ్) అభివృద్ధి సొసైటీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ చక్రధర్ బాబు మాట్లాడుతూ రోగులకు అన్ని మౌలిక సదుపాయాలు, అన్ని రకాల చికిత్సలు అందుబాటులో ఉండే విధంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. జిజిహెచ్ లో కానుపుల సంఖ్య, స్కానింగ్, సర్జరీలను ఇంప్రూవ్ చేయ దంతో పాటు రోగులకు మెరు గైన సేవలు అందించాలని వైద్యాధి కారులను కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిధిలో అందించే వైద్య సేవలన్నింటీని ఆరోగ్య శ్రీ పరిధి లోకి తీసుకు రా వాలన్నారు. హాస్పిటల్ కి వచ్చే రోగులకు మంచి వైద్య సేవ లు అందిం చాలని కలెక్టర్, డాక్టర్లను ఆదేశించారు. ఆసుపత్రిలో ఎక్యూప్ మెంట్‌కు చేపట్టాల్సిన మరమ్మతులకు సంబంధించి మంజూ రు చేసిన పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసు కోవాలని కలెక్టర్, ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశిం చారు. ప్రజలకు వైద్య సేవలం దించడంలో అవసరమైన సహాయ సహకారులు అంది స్తామన్నారు. ఖాళీగా వున్న డాక్టర్, సిబ్బంది పోస్టులను త్వరగా భర్తీకి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఆసుపత్రి సూపరిం టెండెంట్ ను ఆదేశించారు.ఈ సమా వేశంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.శిద్దా నాయక్, ఎపిఎం ఎస్ఐడిసి ఈఈ విజయ భాస్కర్, ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ కో ఆర్డినేటర్ సునంద, ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ కమిటీ సభ్యులు అభిషేక్ రెడ్డి, వెంకటేశ్వర్లు, జిజిహెచ్‌కు సంబం ధించిన వివి ధ విభాగాల హెచ్ఓడి లు, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లూరు కవులకు అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం పురస్కారాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఫిబ్రవరి 21న విజయవాడలో జరిగిన అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా వివిధ భాషా కోవిదులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి వీరిని మాతృభాష సేవా శిరోమణి పురస్కారంతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ద్వారా ఘనంగా సత్కరించారు. ఇందుకుగాను నెల్లూరుకు చెందిన ప్రముఖ సాహితీ వేత్తలు డాక్టర్ పెరుగు రామకృష్ణ , డాక్టర్ టేకుమళ్ళ వెంకటప్పయ్య లను విజయవాడకు ఆహ్వానించి మాతృభాష సేవా శిరోమణి పురస్కారంతో సత్కరించారు.అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయబాబు గతంలో ఎన్నడూ జరగని విధంగా విలక్షణంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కల్లూరి భాస్కరం, ఓలేటి పార్వతీశం, డాక్టర్ విజయలక్ష్మి పండిట్, వెంకటేష్ కులకర్ణి (మహారాష్ట్ర) ఫ్రెంచ్ లాంటి పదమూడు భాషల కవి వెంకటప్రసాద్, పూలబాల లాంటి లబ్ధప్రతిష్ఠ రచయిత లతో కలసి పురస్కార మందుకోవడం సంతోషంగా వుందని నెల్లూరు కవులు ఆనందం వెలిబుచ్చారు. వీరిని పలువురు రచయితలు అభినందించారు.

ఎంపీ ఆదాలను కలిసిన పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: ఎంపీఆదాల ప్రభాకర్ రెడ్డి ని కలిసిన పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నెల్లూరు జిల్లాలో ఇంకా గౌరవ వేతనం కోసం అప్లై చేయని వారికి మరొక ఆవకాశం ఇవ్వాలని, చర్చి నిర్మాణాలకు, రిపేరు కోసం నిధులు మంజూరు చేయాలని ఎంపీ, నెల్లూరు రూరల్ ఇంచార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డిని కోరగా స్పందించిన ఆయన తగిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గద్దం హనోక్, ప్రధాన కార్యదర్శి కెవిస్ రాజు, కోశాధికారి కిషోర్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జాషువా, సహాయ కార్యదర్శి రమేష్,కార్యవర్గ సభ్యులు ఎనోష్, నెల్లూరు యూత్ క్రిస్టియన్ సభ్యులు రాజేష్, పాస్టర్ రమణయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు వకృత్వ పోటీలు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సంద ర్భంగా విద్యార్థులకు తెలుగు భాష పై వకృత్వ పోటీలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనాన్ని ఎంత చెప్పినా తక్కువే ప్రపంచంలోనే ఎక్కువ అక్షర మాల కలిగిన భాష మన తెలుగు భాష. పాలు కన్నా, పంచదార కన్నా, తేనె కన్నా తీయనిది మన తెలుగు భాష అని, మన భాషను కాపాడుకోవడానికి మనందరం ప్రయత్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్, సంధ్యారాణి, మాధవి, వాలంటీర్లు పాల్గొన్నారు.

25న నెల్లూరు రూరల్ నిరసన గొంతుక

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజక వర్గంలో ఉన్న సమస్యల పరిష్కా రానికి ఈ నెల 25 న నెల్లూరు రూరల్ నిరసన గొంతుక కార్యక్రమం ను నెల్లూరు రూరల్ ఎంయల్ ఏ కార్యలయం లో చేస్తున్నట్లు రూరల్ ఎంయల్ఏ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రకటించారు. నెల్లూరు రూరల్ ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నెల్లూరు రూరల్ లో పలు సమస్యల కోసం గతంలో పోరాడి పరిష్కరించామన్నారు. ఇప్పుడు వైసీపీకి దూరంగా ఉన్నా సమస్యల పైపోరాటం కొనసాగిస్తానని, నెల్లూరు రూరల్ని యోజక వర్గం వేగంగా విస్తరిస్తోందన్నారు. పలువురు ఇక్కడ ఇళ్లు నిర్మించుకుంటున్నారని, వారికి మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉందన్నారు. పొట్టిపాలెం కలుజు పై వంతెన నిర్మాణ చేపట్టాలని, ఇక్కడ పరిస్థితిని ముఖ్యమంత్రి జగన్ కూడా స్వయంగా పరిశీలించారని. చర్యలు తీసుకోవాలని అధికారులను సి.ఎం. ఆదేశించినా ఇంతవరకూ స్పందన లేదన్నారు. బిసిభవన్, అంబేద్కర్ భవన్ ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. కొమ్మరపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయాలని, ఇళ్ల కోసం సేకరించిన భూములకు పరిహారం వెంటనే చెల్లించాలన్నారు.

25వ తేదీ లోపు నిరసన గొంతుక

ఈ నెల 25 న నెల్లూరు రూరల్ సమస్యల పై నిరసన గొంతుక పేరుతో కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. నెల్లూరు గ్రామ దేవత ఇరుగాలమ్మ అమ్మవారి కి గ్రామ జాతర నిర్వహిస్తామని ముందే చెప్పామని, అనుమతి కోసం ప్రభుత్వానికి లేఖ రాశామని, నెల రోజులైనా అనుమతి రాలేదని, ఎన్నికల కోడ్ ఉందని ఇవ్వలేమని కమిషనర్ చెబుతున్నా రన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కోడ్ ఏంటో అర్థం కాలేదుని, జాతరకు చాటింపు వేయాల్సిన అవసరం ఉంది. వచ్చే నెల 24 నుంచి మూడు రోజుల పాటు కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ విషయంలో ఎంపిఆదాల ప్రభాకర్ రెడ్డి చొరవ తీసుకోవాలని, ఆయన అడిగితే ఒక గంటలో అనుమతి ఇస్తారని, ఆయన ఆధ్వర్యంలో చేసిన తాను సామాన్య భక్తుడిలా పాల్గొంటామని మంత్రి కాకాణి అన్నారు. ఎంఎల్.ఏ.అనిల్ కుమార్ యాదవ్, ఆదాల ప్రభాకర్ రెడ్డిలు కలిసి ఈ కార్యక్రమం చేయాలని శ్రీధర్ రెడ్డి వారిని కోరారు. అలా వారు ముందుకు రాకపోతే పురోహితులతో చర్చించి నిర్ణయం తీసుకుం టామన్నారు. ఈ జాతర వల్ల ప్రజల సంక్షేమం పెరుగు తుందంటే ఇది రాజకీయాలకు అతీతంగా చేయవలసిన కార్యక్రమమని ఆయన తెలిపారు.

మైనార్టీలను విస్మరించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

- ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మైనార్టీల పై కపట ప్రేమ చూపుతూ నాడు అనేదానికి ఒక ఉదాహరణ అని ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అన్నారు. నెల్లూరులోని ఇన్సాఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈరోజు ప్రకటించిన జాబితానే దానికి నిదర్శనం అన్నారు రాష్ట్రంలో అన్ని వర్గాలను ఆదరిస్తున్నానని మైనార్టీలకు తగిన న్యాయం చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఈరోజు రాష్ట్రంలో ప్రకటించిన శాసనమండలి అభ్యర్థులలో ముస్లింలకు అవకాశం ఇవ్వక పోవడం చాలా దారుణమని అజీజ్ అన్నారు. మైనార్టీల ఓట్లతోనే గెలిచిన జిల్లాలోని శాసన సభ్యులు కూడా మండలి లో జిల్లా నుంచి మైనార్టీలకు ఒక సీటు కేటాయించాలని, అలా కాక పోవటం చాలా బాధాకరం అన్నారు. సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు శాన్వాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీలు చెప్పిన విధంగా ఆటలాడుతున్నారని కేంద్రంలో ముస్లింలకు వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులకు అక్కడ ఓట్లు వేసి ఇక్కడికి వచ్చి వాటికి వ్యతిరేకమని కల్లబొల్లి మాటలు చెబుతూ మైనారిటీలను మోసం చేస్తున్నా రని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో లతీఫ్ అహ్మద్, వెంకటేశ్వ ర్లు, రఫీబిగ్ పాల్గొన్నారు.

ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరం

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 41 డివిజన్లో కార్పొరే టర్ కువ్వా కొల్లు విజయలక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు ముమురంగా సాగుతు న్నాయి. సోమవారం నుంచి తమ డివిజన్లో ఆమె పారిశుధ్యం మెరుగుపరిచే కార్యక్రమాన్ని నెల్లూరు నగర పాలక సంస్థ ప్రజారోగ్య సిబ్బంది సహ కారంతో చేపట్టారు. మంగళవారం కూడా పారిశుధ్యం మెరుగుపరిచే కార్య క్రమాలు కొనసాగాయి. రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్, ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు డివిజన్లో పర్యటించి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మి తెలిపారు. డివిజన్ పరిధిలోని మనుమ సిద్ధి నగర్, దుర్గా నగర్, పరమేశ్వరి అవెన్యూ ప్రాంతాలలో మురుగు కాలువలను పూడికలను తీయించారు. అదేవిధంగా దోమల ప్రబలకుండా దోమల నిర్మూలన మందు పిచికారి చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కువ్వా కొల్లు విజయలక్ష్మి మాట్లాడుతూ సమస్యలు తన తన దృష్టికి తీసుకువస్తే రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు కువ్వాకొల్లు బాబ్జి, ఏడుకొండలు, సూరి, మహేష్, వంశి, ప్రవల్లిక, వీరాచారి, రాజశేఖర్, మణి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి'

విశాలాంధ్ర- నెల్లూరు: కలిగిరి మండ లం లోని క్రిష్టారెడ్డి పాలెం పంచాయతి లోని కుదుముల దిన్నె పాడు గ్రామంలో ఉదయగిరి నియోజకవర్గ మాజీ శాసన బొల్లి నేని వెంకట రామారావు ఆదేశాలు మేరకు మండల టీడీపీ అధ్యక్షులు బిజ్జం క్రిష్ణా రెడ్డి ఆధ్వర్యంలో మంగళ వారం గ్రామంలో ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమాన్ని, పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలతో పాటు ప్రభుత్వ వైఫల్యాలను ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ దుర్మార్గపు పాలన పట్ల ప్రజల అసంతృప్తి ఉన్నారని చంద్రబాబు నాయుడు పరిపాలన తిరిగి కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. అభివృద్ధి గురించి ఎవరైనా మాట్లాడితే భయపెట్టి కేసులు పెడుతున్నారని మరోసారి వైసీపీకి ఓటు వేస్తే గ్రామాలను వదిలి పెట్టి వలసలు పోవాల్సిన పరిస్థితి వస్తుందని గత ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి రెండింటిని చంద్రబాబు పరుగులు పెట్టించారని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తిని ఓడించి తప్పు చేశామనే భావన ప్రజల్లో ఉంద న్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్య నిర్వహణ కార్యదరి బి. రామారావు, మాజీ టీడీపీ మండల కన్వీనర్ జయ రామిరెడ్డి,ప్రధాన కార్యదర్శి కాకు మహేష్, సర్పంచ్ లు వెంగపనాయుడు, మాధవ, క్లస్టర్ ఇంచార్జ్ చంద్రమౌళి, ఊసా మాల్యాద్రి, మదన్, బాబు, స్వర్ణ కొండయ్య, బొగ్గ వరపు వేణు,కొండల రావు కిలారి కొండపనాయుడు, నల్లపనేని సుధా, శ్రీహరి, వెంగళ రావు, నరసింహ, కోటా మహేష్ పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే వైద్యం: డాక్టర్ మణి దీపిక

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: రాష్ట్రప్రభుత్వం గ్రామాలలో ప్రతి ఇంటికి వైద్యసేవలు అనే లక్ష్యంతో ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని నూతనంగా ప్రవేశపెట్టిందని, ఈ విధానం లో 104సేవలు సచివాలయ పరిధిలోని అన్ని గ్రామాలకు అందుతున్నా యని వలేటి వారి పాలెం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం డాక్టర్ మణిదీపిక అన్నారు. మంగళవారం మండలంలోని సమీర్ పాలెం గ్రామ సచివాలయం లో ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా డాక్టర్ మణిదీపిక మాట్లా డుతూ 104 సేవలలో దీర్ఘకాలిక జబ్బులకు చికిత్స అందించడమే కాకుండా నెలకు సరిపడా మందులు అందిస్తా రన్నారు. డాక్టర్ మణి దీపిక ఆధ్వర్యంలో రోగుల ను పరీక్షించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మణిదీపిక, ఎంఎల్ హెచ్ పీ, సూపర్వైజర్, ఏ ఎన్ ఎం, ఆచాకార్యకర్తలు, వివిధ రాకాల వ్యాధులతో బాధపడుపడుతున్న ప్రజలు పాల్గొన్నారు.

లోకేష్ పాద యాత్రలో రాపూరు మండల నాయకులు

విశాలాంధ్ర-రాపూరు: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజక వర్గంలో కొన సాగుతున్న పాదయాత్రలో మంగళ వారం తిరుపతి పార్లమెంట్ జిల్లా ముస్లిం మైనా ర్టీతో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ముఖాముఖిలో రాపూరు మండ లం రాపూరు స్థాని కులు తిరుపతి పార్లమెంట్ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ముక్తార్, అహమ్మద్ బాషా పాద యాత్రలో పాల్గొన్నారు.

వీధిలైట్లు మరమ్మతులు చేయించిన సర్పంచ్

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలం లోని అంకభూపాలపురం పంచాయతీలో ని అంకభూపా లపురం, రామచంద్రాపురం గ్రామాలలో వీధి దీపాలు మరమ్మ తులకు గురి కావటంతో రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో స్పందించిన సర్పంచ్ ప్రగడ ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలు సోమవారం మరమ్మ తులు చేయిం చారు. గ్రామ సర్పంచ్ గా ప్రజలు ఎన్ను కున్నందుకు వారి సమస్యల పరిష్కారమే తన లక్ష్యం గా సర్పంచ్ ప్రగడ ఆదిలక్ష్మి నిరంతరం ప్రజల తో మమేకమై ప్రజల సమస్యల వివరాలు సేకరించి పరిష్కరిస్తూ అందరికీ ఆదర్శం గా నిలు స్తూ ప్రజల అభిమానాన్ని పొందు తున్నారు. వీధి దీపాలు నిరంతరం వెలిగేలా పర్యవేక్షించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని విద్యుత్ సిబ్బందిని కోరారు. సకాలంలో స్పందించి వీధిలైట్లు వెలిగేలా చూసి న పంచాయితీ సర్పంచ్ ప్రగడ ఆదిలక్ష్మి ని ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రగడ ఆదిలక్ష్మి తో పాటు ప్రగడ వెంకటేశ్వర్లు,బొమ్మిరెడ్డి తిరుపతిరెడ్డి విద్యుత్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

కృత్రిమ గర్భదారణతో మేలుజాతి ఆడదూడలు

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: కృత్రిమ గర్భధారణ ద్వారా మేలు జాతి ఆడదూడలు పుట్టించవ చ్చునని జడ్పీటీసీ ఇంటూరి భార తి, ఎంపీపీ పొనుగోటి మౌనిక అన్నారు. మంగళవారం మండ లంలోని పోకూరు పశువైద్యశా లలో లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ ఇంటూరి భారతి, ఎంపీపీ పొనుగోటి మౌనిక హాజరై ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూడలు పుట్టిన అరగంట లోపే ముర్రు పాలు తాగించడం ద్వారా కలిగే ప్రయోజనాలు రైతులకు వివరించారు. ఆడదూడలను పోషించడం ద్వారా రైతులకు వాటి ద్వారా మంచి పాడిగేదెలు పొంది లాభం పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమానికి ఒంగోలు జిల్లా పశుగణాభివృద్ధి సంఘం కార్యనిర్వాహకులు డాక్టర్ కాలేషా హాజరై మాట్లాడుతూ కృత్రిమ గర్భత్వ మేలుజాతి వీర్యాన్ని తమ సంస్థ ద్వారా జాతి అభివృద్ధికి పాటు పడుతున్నట్లు ఆయన తెలిపారు. కందుకూరు పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ రైతులు తమ రైతుభరోసా కేంద్రాలలో రైతులకు అందిస్తున్న సేవలను పశుసహాయకుల నుంచి పొందవచ్చునని తెలిపారు. ఇటీవల వలేటివారిపాలెం మండలానికి పశువులకు ఒక అంబులెన్సు ప్రభుత్వం కేటాయించిందని దాని సేవలను పశుపోషకులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు టిఫిన్ బాక్స్ లు , ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ బ్రహ్మయ్య, పశువైద్యులు డాక్టర్ హర్ష శ్రీ, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ కామేశ్వరరావు, పశువైద్య సహాయకులు, పశు పోషకులు పాల్గొన్నారు.

మేకపాటి గౌతమ్ రెడ్డికి ఘన నివాళి

సొంత గ్రామం బ్రాహ్మణపల్లిలో ప్రథమ వర్ధంతి

విశాలాంధ్ర-మర్రిపాడు: మాజీ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా స్వగ్రామం బ్రాహ్మణపల్లిలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో వారి స్వగృహంలో ఏర్పాట్లను మేకపాటి గౌతమ్ రెడ్డి తండ్రి మాజీ పార్లమెంటు సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి, కుమారుడు, ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు. రెండు రోజుల నుండి గ్రామంలోనే ఉండి వర్ధంతి వేడుకలకు కావలసిన అన్ని వసతులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పదివేల మందికి భోజన వసతులు ఏర్పాటు చేశారు. ఇంటి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మేకపాటి గౌతంరెడ్డి చిత్రపటానికి గ్రామస్తులు, అభిమానులు శోకసముద్రంతో నివాళులర్పించారు. ముందు గౌతమ్ రెడ్డి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, రచయిత టీ వేణుగోపాల్ రెడ్డి, ప్రముఖ రచయిత, జర్నలిస్ట్ విజయార్కె రాసిన ఎవర్ లాస్టింగ్... మేకపాటి గౌతమ్ రెడ్డి " పుస్తకాన్ని మేకపాటి రాజమోహన్ రెడ్డి, మణి మంజరి ఆవిష్కరించారు. రచయిత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కోట్లాది ప్రజల హృదయాల్లో నిలిచిన గౌతమ్ రెడ్డి జీవితం ఎందరికో స్ఫూర్తిని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, జిల్లా వైసీపీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు సిటీ శాసనసభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి నెల్లూరు ఇన్చార్జ్ బాలిలేని శ్రీనివాస్ రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు గురు మోహన్, మేరిగ మురళి, రూప్ కుమార్ యాదవ్ పాల్గొని మేకపాటి గౌతమ్ రెడ్డి సేవలను కొనియాడుతూ ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ మల్లు సుధాకర్ రెడ్డి, మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి,మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, వైసీపీ నాయకులు సోమల మాధవ రెడ్డి, కొనంగి శ్రీనివాసులు నాయుడు,సిద్ధం రెడ్డి మోహన్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి,అన్నీ పంచాయతీ ల సర్పంచ్, ఎంపీటీసీ లు మరియు వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధులుమరియు నియోజకవర్గం లోని అన్ని మండలాల నుండి ప్రజాప్రతినిధులు మేకపాటి అభిమానులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

హాథ్ సే హాథ్ జోడో అభియాన్ సమీక్ష సమావేశం జయప్రదం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఆస్తుల పరిరక్షణ కమిటీ చైర్మన్, నెల్లూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం స్థానిక ఇందిరాభవన్లో జయప్రదంగా హాథ్ సే హాథ్ జోడో అభియాన్ సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు గిడుగు. రుద్రరాజు ఏఐసీసీ కార్యదర్శి సీడీ.మేయ్యప్పన్, ఏపీసీసీ కార్య నిర్వాహక అధ్యక్షుడు షేక్.మస్తాన్ వలీ,నెల్లూరు జిల్లా ఇన్చార్జీలు దొడ్డంరెడ్డి రాంభూపాల్ రెడ్డి, పగడాలరంగస్వామి, డీసీసీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు హోదాలో మొట్ట మొదటి సారిగా నెల్లూరు జిల్లాకు విచ్చేసిన గిడుగు రుద్రరాజుకు నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఘనంగా స్వాగతం పలికింది. జిల్లాలో కాంగ్రెస్‌ని బలోపేతం చేసేందుకు ఏ రకంగా పని చేయాలో సమీక్ష సమావేశం నిర్వహిం చారు.అనంతరం ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ ఒక సామాన్య విద్యార్థి నాయకుడిగా యెన్.యెస్.యూ.ఐ ఆర్గనైజేషన్‌లో పనిచేసిన తనను రాష్ట్ర కాంగ్రెస్‌కి అధ్యక్షుడిగా నియమించినందుకు తన జీవితాంతం అఖిలభారత జాతీయ కాంగ్రెస్‌కి ఎల్లవేళలా రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు. క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసే ప్రతీ ఒక్కరికీ తగిన గుర్తింపు కాంగ్రెస్‌లో సుముచిత స్థానం ఎప్పటికీ ఉంటుందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్‌కి దేశంలో, రాష్ట్రంలో జిల్లాలో అభిమానులు, అనుచరులు కష్టపడి పనిచేసే కార్యకర్తలు అండగా వున్నంత కాలం ఏ రాజకీయ పార్టీల కుతంత్రాలు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీని నిర్వీర్యం చేయలేవని గుర్తు చేశారు. దేశంలో బీజేపీ ప్రధాని నరేంద్రమోడీ ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టుతుంటే రాష్ట్రంలో వైసీపీ ముఖ్య మంత్రి వైఎస్. జగన్మో హన్ రెడ్డి ఏకంగా అమ్మకాలు చేస్తున్నారని మండిపడ్డారు. అతి త్వరలో నరేంద్రమోదీ జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ పాలనకు చరమగీతం పాడే కాలం ముమ్మందు ఉందని హెచ్చరించారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో హాథ్ సే హాథ్ జోడో అభియాన్ పేరుతో చేయి చేయి కలుపు దాం?రాహుల్ గాంధీని బలపరుద్దాం..చేయి చేయి కలుపుదాం?కాంగ్రెస్‌ని బలపరుద్దాం..' అనే నినాదాలతో కాంగ్రెస్ శ్రేణులందరూ కాంగ్రెస్‌ని ప్రజల్లో బలోపేతం చేసేందుకు గల్లీ నుంచి ఢిల్లీ వరకు చేపట్టిన క్రమంలో నెల్లూరు జిల్లాలో కూడా జయప్రదంగా నిర్వహించారని, రానున్న 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఖచ్చితంగా పూర్వ వైభవం వస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదని అందుకు భారీ ఎత్తున వచ్చిన ప్రజలే ఇందుకు రుజువని జోస్యం చెప్పారు. గిడుగు.రుద్రరాజు అధ్యక్షులుగా ఆయన సూచనలు సలహాలతో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు క్రమశిక్షణతో అందరిని కలుపుకొని కలిసి పనిచేయాలని తీర్మానం చేయించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు సి.వి.శేషారెడ్డి,మాజీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు భవానీ నాగేంద్ర ప్రసాద్,అన్నీ నియోజకవర్గ ఇన్‌చార్జిలు వెంకట్రావు, చేవూరు శ్రీధర్‌రెడ్డి, చింతాల వెంకట్రావు, షేక్ ఫయాజ్, పరిమళ. వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.